GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 14 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | శనివారం 14-09-2024 | పేజీలు : 3

కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు

టి మీడియా, సెప్టెంబర్ 13,న్యూఢిల్లీ : ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టు శుక్రవారం బెయిల్ మంజూరు చేసింది. కేజ్రీవాల్‌కు పది లక్షల బెయిల్ బాండ్, ఇద్దరి పూచీకత్తుపై సూర్యకాంత్, ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన బెంచ్ కేజ్రీవాల్‌కు బెయిల్‌ను మంజూరు చేసింది. ఈ కేసుకు సంబంధించి బహిరంగంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయకూడదని కేజ్రీవాల్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. అలాగే సిఎం కార్యాలయానికి వెళ్లకూడదని, ఫైల్స్‌పై సంతకం చేయకూడదని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది.కాగా, సుప్రీం ధర్మాసనం కేజ్రీవాల్‌కి బెయిల్ మంజూరు చేసినప్పటికీ ఆయనను తన సిఎం పదవికి రాజీనామా చేయాలని బిజెపి నేతలు డిమాండ్ చేశారు. మరోవైపు ఆప్ నేతలు తమ నేతకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆప్ నేతలు పంజాబ్‌లో సంబరాలు జరుపుకుంటున్నారు.

తక్షణమే ఆర్థిక సహాయం అందించండి

- మానవత దృక్పథం లో ఆలోచన చేయండి
- కేంద్ర బృందం తో సీఎం రేవంత్ సమావేశం

టి మీడియా,సెప్టెంబర్ 13,హైదరాబాద్ బ్యూరో : భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన తెలంగాణకు తక్షణమే ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మరోమారు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వివిధ శాఖల నుంచి అందిన సమగ్ర అంచనాల ప్రకారం రూ.10,032 కోట్ల నష్టం వాటిల్లిందని, ఇంకా పూర్తి వివరాలు రావాల్సి ఉందన్నారు. ఎలాంటి షరతులు లేకుండా నిధులు విడుదల చేయాలన్నారు. కఠిన నిబంధనల వల్ల అందుబాటులో ఉన్న రూ.1350 కోట్లల్లో ఒక్క రూపాయి కూడా రాష్ట్ర ప్రభుత్వం వాడుకునే పరిస్థితి లేదని, నిబంధనలు సడలించాలని కోరారు. వరద నష్టాన్ని పరిశీలించిన కేంద్ర అధికారుల బృందంతో సచివాలయంలో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు.

ఖమ్మం నగరం లో మున్నేరు వాగుతో ఉన్న వరద ముప్పును నివారించేందుకు రిటైనింగ్ వాల్ నిర్మించడమే శాశ్వత పరిష్కారమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇందు కోసం కేంద్రం నిధులు కేటాయించేలా చూడాలని, రాష్ట్రం తనవంతుగా నిధుల వాటాను భరించేందుకు సిద్ధంగా ఉందన్నారు. రాకాసి తండా, సత్యనారాయణ తండాతో పాటు లోతట్టు ప్రాంతాల్లో ఉన్న తండాల ప్రజలను సమీపంలో సురక్షితంగా ఉండే ప్రాంతంలో ఇళ్లను కేటాయిస్తామని చెప్పారు. ఇండ్ల నిర్మాణాలకు అవసరమైన సాయం అందించాలని కేంద్రాన్ని కోరుతున్నామన్నారు. వరదలు, ప్రకృతి విపత్తులు సంభవించిన తర్వాత ఆదుకోవటం కంటే, నివారించే చర్యలపై ఎక్కువ దృష్టి సారించాలని ముఖ్యమంత్రి అన్నారు. ఎన్డీఆర్ఎఫ్ తరహాలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఉన్నపోలీసు బెటాలియన్లను ఉపయోగించుకుంటామని సీఎం తన ఆలోచనలను కేంద్ర బృందంతో పంచుకున్నారు. మేడారం అటవీ ప్రాంతంలో ఇటీవల దాదాపు 50 వేల ఎకరాల్లో చెట్లు నేలమట్టమైన సంఘటన అరుదైనది కావడంతో కేంద్రం నుంచి నిపుణుల బృందాన్ని పంపించి శాస్త్రీయంగా అధ్యయనం చేయించాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ సమావేశంలో రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి , ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి , సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారు, ప్రధాన కార్యదర్శి శాంతికుమారి గారు, ఇతర ఉన్నతాధికారులతో పాటు ఎన్‌డీఎంఏ సలహాదారు కల్నల్ కేపీ సింగ్ సారధ్యంలో శాంతినాథ్ శివప్ప గారు, మహేష్ కుమార్ , నాయల్? కాన్సన్ గ, రాకేష్ మీనా , శశివర్ధన్ రెడ్డి గారితో కూడిన కేంద్ర బృందం పాల్గొన్నారు.

ఏచూరి... వారసుడు ఎవరు

సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శిని ఎంపిక ఇలా

త్వరలో సమావేశం నిర్వహించే అవకాశం

టి మీడియా, సెప్టెంబర్ 13,న్యూఢిల్లీ :

సీతారాం ఏచూరి మరణానంతరం కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) కొత్త ప్రధాన కార్యదర్శి ఎవరనే చర్చ మొదలైంది. 1964లో ఏర్పాటైన సీపీఐ(ఎం) చరిత్రలో ప్రధాన కార్యదర్శి ఒకరు పదవిలో ఉండగానే మరణించడం ఇదే తొలిసారి. రాజకీయ పార్టీలకు అధ్యక్ష పదవిలో ఉన్నవారే అధినేతగా వ్యవహరిస్తుంటారు. అయితే కమ్యూనిస్టు పార్టీలకు అందుకు భిన్నం.సీతారాం ఏచూరి మరణానంతరం కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) కొత్త ప్రధాన కార్యదర్శి ఎవరనే చర్చ మొదలైంది. 1964లో ఏర్పాటైన సీపీఐ(ఎం) చరిత్రలో ప్రధాన కార్యదర్శి ఒకరు పదవిలో ఉండగానే మరణించడం ఇదే తొలిసారి. రాజకీయ పార్టీలకు అధ్యక్ష పదవిలో ఉన్నవారే అధినేతగా వ్యవహరిస్తుంటారు. అయితే కమ్యూనిస్టు పార్టీలకు అందుకు భిన్నం. ఈ పార్టీల్లో అధ్యక్ష పదవి ఉండదు. ప్రధాన కార్యదర్శి పదవి మాత్రమే ఉంటుంది. ఆ పదవిలో ఉన్నవారే పార్టీ అధినేతగా వ్యవహరిస్తుంటారు. మరణించే వరకు సీతారాం ఏచూరి సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ఈ పరిస్థితుల్లో ఆయన వారసుడి ఎంపిక కూడా పార్టీకి సవాలుగా మారింది. సీపీఐ(ఎం) నియమావళి ప్రకారం ప్రధాన కార్యదర్శిని పార్టీ కేంద్ర కమిటీ సమావేశంలో చర్చించి ఎన్నుకుంటారు. ఈ కమిటీ తదుపరి సమావేశం ముందు నిర్ణయించిన తేదీ ప్రకారం 9 నెలల తర్వాత జరగాల్సి ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ఏచూరి వారసుడి కోసం సీపీఎం తన నియమావళిని మార్చుకుంటుందా అనే ప్రశ్న తలెత్తుతోంది.

సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శిని ఎలా ఎంపిక చేస్తుంది?

కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) నియమావళిలోని ఆర్టికల్ 15 (5) పార్టీ ప్రధాన కార్యదర్శి ఎంపిక గురించి వివరిస్తుంది. దీని ప్రకారం ప్రధాన కార్యదర్శిని ఎన్నుకునే హక్కు కేంద్ర కమిటీకి మాత్రమే ఉంది. కేంద్ర కమిటీ సమావేశంలో ప్రధాన కార్యదర్శితో పాటు ఆయనకు సహకరించేందుకు పొలిట్ బ్యూరో సభ్యులను కూడా ఎన్నుకుంటారు. ఇప్పటి వరకు సీపీఐ(ఎం)లో చేసిన ప్రధాన కార్యదర్శులంతా ఈ విధానంలోనే ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకునే నేత కచ్చితంగా పొలిట్ బ్యూరో సభ్యుడై ఉండాల్సి ఉంటుంది. 2015లో ఏచూరిని పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఆయన పదవీకాలాన్ని 2022లో మళ్లీ పొడిగించారు.సీపీఐ(ఎం) తదుపరి కేంద్ర కమిటీ సమావేశం 2025 ఏప్రిల్ నెలలో జరగాల్సి ఉంది. దీంతో పార్టీ ముందు రెండు ప్రత్యామ్నాయాలు కనిపిస్తున్నాయి. మొదటిది తాత్కాలిక ప్రధాన కార్యదర్శిగా ప్రస్తుత పొలిట్ బ్యూరో నేతను నియమించడం. అయితే, పార్టీ నియమావళిలో దీనికి ఎలాంటి నిబంధన లేదు.రెండవది, పార్టీ సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ ప్రతిపాదిత సమావేశపు తేదీలను ముందుకు జరిపి కొత్త ప్రధాన కార్యదర్శిని ఎన్నుకోవడం. ఈ రెండింట్లో పార్టీ ఎటువైపు మొగ్గుచూపుతుందనేది ఆసక్తికరంగా మారింది.తదుపరి ప్రధాన కార్యదర్శి విషయంలో పార్టీ నేతలు ఏం చేయాలో నిర్ణయిస్తారని, అయితే ప్రధాన కార్యదర్శి పదవి ఎక్కువ కాలం ఖాళీగా ఉండదని, అందుకే త్వరలో సమావేశం నిర్వహించే అవకాశం ఉందని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో మాజీ సభ్యుడు హన్నన్ మొల్లా తెలిపారు.

కొత్త ప్రధాన కార్యదర్శి రేసులో ఎవరున్నారు?

హన్నన్ మొల్లా చెప్పిన ప్రకారం, సీతారాం ఏచూరి వారసుడి ఎంపిక అంత సులభమేమీ కాదు. పార్టీని, ప్రజాస్వామిక ఉద్యమాన్ని దృష్టిలో పెట్టుకుంటే ఆయన లాంటి నాయకుడు లేడని అన్నారు. పార్టీ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. రేసులో ముగ్గురి పేర్లు ముందంజలో ఉన్నాయి. మొదటి పేరు బెంగాల్ సీపీఐ(ఎం) కార్యదర్శి మహమ్మద్ సలీం. లోక్‌సభ మాజీ ఎంపీ సలీం మైనారిటీ సామాజికవర్గానికి చెందిన వ్యక్తి. 2015లో విశాఖపట్నంలో జరిగిన సమావేశంలో సలీం పొలిట్‌బ్యూరో సభ్యునిగా ఎన్నికయ్యారు. 2024 లోక్‌సభ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ మైనారిటీ ఓట్లపై కన్నేసింది. మైనారిటీల్లో పట్టు పెంచుకోడానికి సలీంకు కీలక బాధ్యతలు అప్పగించే అవకాశం ఉంటుందని కొందరు విశ్లేషిస్తున్నారు.పోటీదారుల జాబితాలో రెండో పేరు ఎంవీ గోవిందన్‌ది. గోవిందన్ కేరళ సీపీఐ(ఎం) కార్యదర్శిగా ఉన్నారు. 2022లో ఆర్గనైజేషన్ కమాండ్‌ని అప్పగించారు. 2026లో కేరళలో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా, గోవిందన్ ముఖ్యమంత్రి పి విజయన్ వర్గానికి చెందిన వ్యక్తిగా పేరుంది.

త్రిపుర మాజీ సీఎం మాణిక్ సర్కార్ పేరుపై కూడా చర్చ జరుగుతోంది. బెంగాల్, కేరళ బయటి నుంచి జనరల్ సెక్రటరీని నియమించే సమయం వస్తే మాణిక్ సర్కార్ పార్టీ బాధ్యతలు చేపట్టవచ్చని చెబుతున్నారు. సర్కార్‌కు సీపీఐ(ఎం)లో వర్గాలు లేవు.అయితే ఇప్పటి వరకు మార్క్సిస్టు పార్టీలో ప్రకాష్ కారత్ వర్గం మాత్రమే ఆధిపత్యం చెలాయించింది. ఈ పరిస్థితుల్లో ఈ పోస్ట్‌కు ఆశ్చర్యకరమైన పేరు కూడా తెరపైకి వచ్చే అవకాశం ఉంటుందని కొందరు భావిస్తున్నారు.

కారత్ జనరల్ సెక్రటరీ అయితే ఇదే బ్రేకర్

మాజీ జనరల్ సెక్రటరీ ప్రకాష్ కారత్ వయసు ఇప్పుడు 75 ఏళ్లు కావడంతో జనరల్ సెక్రటరీ పదవికి ఆయన పేరు కూడా చర్చనీయాంశమైంది. సీపీఐ(ఎం) నియమావళి ప్రకారం, పొలిట్‌బ్యూరో సభ్యుడు ఎవరైనా 3 పర్యాయాలు మాత్రమే జనరల్ సెక్రటరీగా పనిచేస్తారు. పదవీకాలం సగటున 3 సంవత్సరాలు. ప్రకాష్ కారత్ 2005 నుండి 2015 వరకు ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. గరిష్ట పరిమితి మూడు పర్యాయాల పదవీకాలం పూర్తి చేశారు. కారత్ మళ్లీ ప్రధాన కార్యదర్శి కావాలనుకుంటే, పార్టీ నియమావళి సవరించాల్సి ఉంటుంది. ఇందుకోసం కనీసం మూడింట రెండు వంతుల కేంద్ర కమిటీ సభ్యుల సమ్మతి అవసరం.

సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి బాధ్యతలు ఏంటి?

మార్క్సిస్ట్ కమ్యూనిస్ట్ పార్టీలో, జనరల్ సెక్రటరీ పదవిలో ఉండేవారే పార్టీ అధిపతిగా వ్యవహరిస్తారు. సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి పొలిట్‌బ్యూరోలో కూర్చుని ప్రధాన విధాన నిర్ణయాలు తీసుకుంటారు. ఎన్నికల విధానాన్ని రూపొందించడం నుంచి ఉద్యమ రూపు రేఖలను నిర్ణయించడం వరకు పార్టీ ప్రధాన కార్యదర్శి బాధ్యత. అయితే సీపీఐ(ఎం) నియమావళి ప్రకారం ప్రధాన కార్యదర్శి ఏకపక్షంగా ఎలాంటి నిర్ణయం తీసుకోలేరు. పొలిట్‌బ్యూరోతో పాటు, కేంద్ర కమిటీకి ఆయన నిర్ణయాలను వీటో చేసే హక్కును కలిగి ఉంటుంది.

సీతారాం ఏచూరి జనరల్ సెక్రటరీ ఎలా అయ్యారు?

2014 లోక్‌సభ ఎన్నికలలో ఘోర పరాజయం తర్వాత, ప్రకాష్ కారత్ రాజీనామాపై పుకార్లు తీవ్రమయ్యాయి. 2015లో జరిగిన పార్టీ కేంద్ర కమిటీ సమావేశంలో ఆయన రాజీనామాను కూడా ఆమోదించారు. ఆ తర్వాత కొత్త ప్రధాన కార్యదర్శిపై చర్చ మొదలైంది. సీనియర్ లెఫ్ట్ నాయకుడు రామచంద్రన్ పిళ్లైని ప్రధాన కార్యదర్శిగా చేయాలని ప్రకాష్ కారత్, ఆయన మద్దతుదారులు కోరుకున్నారు. అయితే ఈ ప్రతిపాదనపై పార్టీలో ఏకాభిప్రాయం కుదరలేదు. చివరకు పిళ్లై తన అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకున్నారు. ఆ తర్వాత సీపీఐ(ఎం) కొత్త ప్రధాన కార్యదర్శిగా సీతారాం ఏచూరి పేరు తెరపైకి వచ్చింది. ఏచూరి పట్ల వ్యతిరేకత లేకపోవడంతో ఏకగ్రీవంగా ఆయన ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

హరీశ్‌రావుకు వైద్య పరీక్షలు

పోలీసులు అనుమతి

టీ మీడియా, సెప్టెంబర్ 13 ,హైదరాబాద్ : తీవ్ర భుజం నొప్పితో బాధపడుతున్న హరీశ్‌రావుకు ఏఐజీ దవాఖానాలో వైద్య పరీక్షలు నిర్వహించారు. నిన్న పోలీసుల అరెస్ట్ చేసే సమయంలో ఆయన ఎడమ భుజానికి తీవ్ర గాయమైన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం మధ్యాహ్నం హైదరాబాద్ ఏఐజీ దవాఖానలో ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అయితే అంతకుముందు బీఆర్ఎస్ ఆందోళనల నేపథ్యంలో హరీశ్ రావును పోలీసులు హౌస్ అరెస్టు చేశారు.దీంతో ఇంటి నుంచి బయటకు వెళ్లేందుకు పోలీసులు అనుమతించలేదు. భుజం నొప్పిగా ఉన్నదని, దవాఖానకు వెళ్లాలని చెప్పినప్పటికీ అడ్డుకున్నారు. అయితే కొద్దిసేపటి తర్వాత ఏఐజీకి వెళ్లేందుకును పర్మిషన్ ఇచ్చారు. అయితే హరీశ్‌రావుతోపాటు పోలీసులు కూడా దవాఖానకు వెళ్లారు. వైద్య పరీక్షల అనంతరం తిరిగి పోలీస్ ఎస్కార్ట్ తో తన ఇంటికి తిరిగి వచ్చారు
హరీశ్ రావు.

ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై

రాళ్ల దాడిఖండన

టీ మీడియా, సెప్టెంబర్ 13. గుమ్మడిదల :మండల బీఆర్ఎస్ నాయకులను అదుపు తీసుకున్న పోలీసులుటిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై శేరిలింగంపల్లి బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అనుచరులు దౌర్జన్యంగా ఇంటిని ముట్టడించి రాళ్లతో దాడి చేయడం అమానిసమని దీనిని టిఆర్ఎస్ పార్టీ తరఫున తీవ్రంగా ఖండిస్తున్నట్లు రాష్ట్ర టిఆర్ఎస్ నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నారు. టిఆర్ఎస్ పిలుపుమేరకు పిలుపుమేరకు కౌశిక్ రెడ్డి మద్దతుగా గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు హైదరాబాద్ తరులుతుంటే గుమ్మడల పోలీస్ స్టేషన్ పరిధిలో బీఆర్ఎస్ కార్యకర్తలను అదుపులో తీసుకొని వ్యక్తిగత పూజిత విడుదల చేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ నేత జాతిపిత కెసిఆర్ సాధ్యంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సంగతి తెలంగాణ ప్రజలందరూ ఎప్పుడు మర్చిపోరు అన్నారు అలాంటి తెలంగాణ రాష్ట్ర పార్టీని వెన్నుపోటు పొడిచిన ఎమ్మెల్యే అరికపూడి గాంధీ లాంటి వ్యక్తిని తెలంగాణ ప్రజలు ఎప్పుడు క్షమించరన్నారు. కెసిఆర్ పిలుపుమేరకు బిఆర్ఎస్ కార్యకర్తలు సమన్వయం పాటిస్తున్నారని వెంటనే కౌశిక్ రెడ్డికి అరకపూడి గాంధీ క్షమాపణ చెప్పి దాడికి పాల్పడిన వారిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు దేవేందర్ రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, మంద భాస్కర్ రెడ్డి, గౌరీశంకర్ గౌడ్ మాజీ సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి, రాజశేఖర్, సూర్యనారాయణ, అమ్మగా రవీందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి వాసుదేవ రెడ్డి, రమేష్, బీరప్ప, నరహరి, తుపాకుల రాజు, గోపాల్, హరికృష్ణ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వరద బాధితులకు...

వైసిపి అండగా ఉంటుంది

మాజీ సిఎం వైఎస్ జగన్

టి మీడియా, సెప్టెంబర్ 13,పిఠాపురం: వరద బాధితులందరికీ వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుందని మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఏలేరు వరద ప్రభావిత ప్రాంతాల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. మాధవపురం, నాగులాపల్లి, రమణక్కపేటలోని వరద బాధితుల్ని కలిసి అక్కడి ప్రజల అవస్థలను అడిగి తెలుసుకున్నారు. పోటెత్తిన ఏలేరు వరదతో కాకినాడ జిల్లా రైతులను పీకల్లోతు కష్టాల్లోకి నెట్టేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వరద నీరు ఏలేరు ప్రాజెక్టుకు పోటెత్తుతుందనే విషయాన్ని ప్రభుత్వం ముందస్తుగా అంచనా వేయలేకపోవడం వల్లే ఈ ఘోర విపత్తు సంభవించిందని అన్నారు. ఇది కచ్చితంగా ప్రభుత్వ అసమర్థత వల్ల వచ్చిన ముప్పేనని అన్నారు.

రెడ్డి ల్యాబ్స్ రూ.5 కోట్లు

బాలకృష్ణ రూ.50 లక్షలు

వరద బాదితుల కోసం ఇస్తున్నట్లు ప్రకటన

తేజస్విని అభినందించిన రేవంత్

టీ మీడియా, సెప్టెంబర్ 13,హైదరాబాద్ : వరద బాధితుల సహాయార్థం తెలంగాణ ముఖ్యమంత్రి సహాయ నిధికి హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 50లక్షల రూపాయల విరాళం అందించారు. బాలకృష్ణ తరపున వారి కూతురు తేజస్విని సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి విరాళం చెక్కును అందజేశారు. సహాయ కార్యక్రమాల్లో ప్రభుత్వానికి అండగా నిలిచి విరాళం అందించిన వారిని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి , క్రీడల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి కూడా పాల్గొన్నారు..ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.5కోట్లు విరాళంగా అందించారు డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీ. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి చెక్ ను డాక్టర్ రెడ్డీస్ ల్యాబోరేటరీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వి. నారాయణరెడ్డి అందజేశారు.

బోర్డు తిప్పేసిన కంపెనీ..

రూ.700కోట్ల టోకరా !

టీ మీడియా, సెప్టెంబర్ 13,హైదరాబాద్ :లో భారీ మోసం వెలుగు చూసింది. పెట్టుబడుల పేరుతో డీకేజెడ్ టెక్నాలజీస్ కంపెనీ కోట్లాది రూపాయలు కాజేసి బోర్డు తిప్పేసింది. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు అంటూ ప్రజల నుంచి పెట్టుబడులు సేకరించి రూ. 700 కోట్లు దండుకొని చేతులెత్తేసింది..అయితే హైదరాబాద్ వ్యాప్తంగా 18 వేల మంది బాధితులు ఈ కంపెనీ వలలో చిక్కుకోగా మూడు రాష్ట్రాల్లో మొత్తం 55 వేల మందికి పైగా బాధితులు ఉన్నట్లు సమాచారం. దీంతో వందలాది మంది బాధితులు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ కు చేరుకున్నారు. తమ బాధను తెలియజేసేందుకు మీడియా ముందుకొచ్చారు.

కెసి ఆయకట్టుకు ముప్పు

- తుంగభద్రపై రెండు బ్రిడ్జి బ్యారేజీలు
- ఇంజనీరింగ్ అధికారులు అభ్యంతరాలు

టి మీడియా, సెప్టెంబర్ 13,కర్నూలు ప్రతినిధి :

కర్నూలు-కడప (కెసి) కెనాల్ ఆయకట్టుకు ముప్పు వాటిల్లే పరిస్థితి కనిపిస్తోంది. తుంగభద్ర నదిపై రెండు బ్రిడ్జి కం బ్యారేజీలు నిర్మించాలని కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం తాజాగా నిర్ణయించడమే అందుకు కారణం. బ్యారేజీల నిర్మాణం వల్ల కెసి ఆయకట్టుకు నీటి విడుదలకు ఆటంకం ఏర్పడనుందని పలువురు నిపుణులు, ఇంజనీర్లు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. తుంగభద్ర డ్యాముకు దిగువన తుంగభద్ర నదిపై కర్నూలు జిల్లా కౌతాళం మండలం కుంబళనూరు వద్ద 0.310 టిఎంసిల సామర్థ్యంతో ఒక బ్రిడ్జి కం బ్యారేజీ, మంత్రాలయం సమీపంలోని మాధవరం వద్ద 0.350 టిఎంసిల సామర్థ్యంతో మరో బ్రిడ్జి కం బ్యారేజీ నిర్మించేందుకు కర్ణాటక ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఇందుకోసం 397.50 కోట్లు ఖర్చు చేయనుంది. ఈ బ్యారేజీల వల్ల రెండు రాష్ట్రాల్లోని 61 గ్రామాల్లో తాగునీటి సమస్య తీరుతుందని కర్ణాటక ప్రజాప్రతినిధులు, అధికారులు చెబుతున్నారు. కర్ణాటక మైనర్ ఇరిగేషన్ శాఖ మంత్రి ఎన్ఎస్ బోసరాజు, కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు, రాయచూరు ఎంపి కుమార్ నాయక్ కలిసి కర్నూలు జిల్లా జలవనరుల శాఖ అధికారులతో కర్నూలులోని స్టేట్ గెస్ట్ హౌస్‌లో బుధవారం సమావేశమై బ్యారేజీల నిర్మాణం గురించి చర్చించారు. ఆ సమావేశంలోనే పలువురు అభ్యంతరాలను వ్యక్తం చేశారు. సుంకేసుల బ్యారేజీకి అనుబంధంగా నిర్మించిన కెసి కెనాల్ కింద ఉమ్మడి కర్నూలు, ఉమ్మడి కడప జిల్లాల్లో 2.65 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. కర్నూలు నగరంతో సహా పలు గ్రామాలకు తాగునీరు అందుతోంది. కృష్ణా వాటర్ డిస్ప్యూట్ ట్రిబ్యునల్ (కెడబ్ల్యుడిటి) ఈ కాలువకు 31.90 టిఎంసిల నికర జలాల వాటాను కేటాయించింది. అందులో 10 టిఎంసిలు తుంగభద్ర డ్యాము నుంచి, మిగిలిన 21.90 టిఎంసిల నీటిని తుంగభద్ర నది ప్రవాహం నుంచి తీసుకోవాలి. తుంగభద్రకు వరద వచ్చే రోజుల సంఖ్య తగ్గిపోవడంతో ఇప్పటికే కెసి కెనాల్ చివరి ఆయకట్టుకు సాగునీరు అందడం లేదు. తుంగభద్ర డ్యాము నుంచి తీసుకోవాల్సిన వాటాలో ఇంజనీర్లు ఇచ్చే ఇండెంట్ మేరకు విడుదల చేస్తే సుంకేసుల బ్యారేజీకి 50 శాతం కూడా చేరడం లేదు. ఒక టిఎంసి కెసి వాటా విడుదల చేస్తే సుంకేసుల బ్యారేజీకి 0.50 టిఎంసిలకు మించి చేరడం లేదు. కర్ణాటక ప్రభుత్వం ప్రతిపాదించిన రెండు బ్రిడ్జి కం బ్యారేజీలు నిర్మిస్తే ఆ బ్యారేజీలను దాటి కెసి కెనాల్ వాటా నీరు సుంకేసులను చేరడం ప్రశ్నార్థకమే అని పలువురు జల వనరుల శాఖ నిణుపులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. దీంతో, కెసి కెనాల్ ఆయకట్టు రైతులకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని అంటు న్నారు. ఫిబ్రవరి, మార్చిలో తుంగభద్ర నదీ ప్రవాహం ఉండదని, ఆ బ్యారేజీల నిర్మాణం వల్ల అలాంటి సమయాల్లో కెసి కెనాల్‌కు నీరు ప్రవహించదని, ఆయకట్టు దెబ్బతింటుందని కర్నూలు జిల్లాకు చెందిన జల వనరుల శాఖ ఇంజనీరు ఒకరు తెలిపారు.

అరెస్టులను ఖండించిన బీఆర్ఎస్ నాయకులు

టీ మీడియా, సెప్టెంబర్ 13,వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలో పట్టణంలోని బీఆర్ఎస్ నాయకులను వాళ్ళ వాళ్ళ నివసాలలో అక్రమంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించిన పోలీసులు. ఈ సంధ్భంగా గట్టు యాదవ్,వాకిటి.శ్రీధర్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులు తీవ్రంగా ఖండిస్తూ అరెస్టులు చేయించడం సరీ కాదని అన్నారు. మా పార్టీ ఎమ్మెల్యే ఇంటి పై దాడి చేపించి మమ్మల్ని అరెస్ట్ చేయడం ఎంటి అని పోలీసులను ప్రశ్నించారు. దీనికి సమాధానంగా పోలీసులు మాకు పైనుండి ఆర్డర్స్ వచ్చాయి అని వాళ్ళు బదులు ఇవ్వగా కాంగ్రెస్ ప్రభుత్వం పై వారు మండిపడ్డారు. ప్రజా పాలన పేరుతో ప్రజలను భయ బ్రాంతులకు గురి చేస్తున్నారు అని వారు అన్నారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యే ఆర్కే పూడి గాంధీకి పీఏసీ చైర్మన్ పదవి ఇవ్వడం పట్ల ప్రశ్నించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై స్వయంగా వారే దాడి చేయడం సరి కాదని వారు మండిపడ్డారు. గెలిచిన ఎమ్మెల్యేలు ప్రజలకు జవాబుదారీ తనంగా ఉండాలి కానీ ఇలా రౌడియిజం చేయడం ఏమిటి అని వారు అన్నారు. ఈ దాడికి పరోక్ష పాత్ర పోషిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీకు ఇది తగునా అని వారు ప్రశ్నించారు. ప్రజా క్షేత్రంలో గెలిచిన ఎమ్మెల్యే ఇంటిపై రౌడీలతో దాడి చేయించిన నీకు ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉందా అని వారు ప్రశ్నించారు. ప్రజలంతా గమనిస్తున్నారని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నీకు కర్రు కల్చి వాత పెడతారని వారు మండిపడ్డారు. ముందస్తుగా అరెస్టు అయిన వారిలో కౌన్సిలర్స్ నాగన్న యాదవ్,కంచే.రవి, నాయకులు సందిమల్ల. అశోక్, ప్రేమ్ నాథ్ రెడ్డి, స్టార్ రహీమ్, ముద్దుసార్, మండల నాయకులు సింగిల్ విండో అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, మార్కు ఫెడ్ డైరెక్టర్ విజయ్ కుమార్,మాధవ్ రెడ్డి, నాగవారం.నరేష్, దేవర్ల.నరసింహ,శంకర్ నాయక్,చిట్యాల. రాము, వస్య నాయక్ తదితరులు ఉన్నారు.

అన్నదాన కార్యక్రమంను ప్రారంభించిన ఎస్సై

టీ మీడియా, సెప్టెంబర్ 13, వనపర్తి బ్యూరో :

యువతకు డ్రగ్స్ పై అవగాహన కలిగించినందుకు అమరచింత ఎస్సై బి.సురేష్ ని ఆత్మీయంగా సన్మానించుకున్న వినాయక మండప నిర్వాహకులు, యువకులువనపర్తి జిల్లా అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో శివపార్వతి గణేష్ నగర్ వద్ద గణేష్ వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి. పట్టణంలోని బీసీ కాలనీలోని శివపార్వతి గణేష్ వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని ముఖ్య అతిథులుగా అమరచింత మండలం ఎస్సై బి.సురేష్ ప్రారంభించి భక్తులకు అన్నం వడ్డించి,కాలనీలో ఉన్న యువతకు వినాయకుడి నిమజ్జన సమయంలో తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. ముఖ్యంగా యువత డ్రగ్స్ కు,మందు,మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని వారు తెలియజేశారు.అన్నదానము మహాదానం.అన్నం పరబ్రహ్మ స్వరూపం అలాంటి అన్నదానానికి అన్నదాతగా ముందుకు వచ్చిన చేనేత వ్యాపారస్తులు,సిని నిర్మాత మహంకాళి శ్రీనివాసులుకి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నిర్వాహకులకు, యువకులకు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా వినాయకుడు మండప నిర్వాహకులు, యువకులు ఎస్సై బి.సురేష్ ని ఆత్మీయంగా సన్మానించుకుని ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మా వినాయకుడి మండపం దగ్గర అన్నదానం చేయాలనే కోరికను చెప్పిన వెంటనే అన్నదాతగా ముందుకు వచ్చిన ప్రముఖ సినీ నిర్మాత,జరీ చీరల వ్యాపారి, సామజిక సేవకులు మహంకాళి శ్రీనివాసులు అన్నదానం ఏర్పాటు చేశారు. వారికి,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన మన అమరచింత మండలం ఎస్సై బి.సురేష్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని నిర్వహకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శివపార్వతి గణేష్ నగర్ నిర్వాహకులు, బీమ, సురేష్ , కాలనీ యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ పై దృష్టి పెట్టాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

టీ మీడియా, సెప్టెంబర్ 13, వనపర్తి బ్యూటీ :

జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలు, గురుకుల, కే.జి.బి.వి పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.శుక్రవారం ఐ.డి.ఒ.సి సమావేశ మందిరంలో జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల అధికారులు, ఆర్.సి. ఒ,లు, డి.సి. ఒ లు, వైద్య శాఖ అధికారులు, ఆర్.బి.ఎస్. కె, ప్రిన్సిపాల్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.వర్షాలు తగ్గాయని, సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నందున వచ్చే రెండు నెలల వరకు ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. పాఠశాల పరిసర ప్రాంతాలలో నిలువ నీరు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.పాఠశాలలో పని చేసే వంట మనిషి ఇతర సిబ్బందికి ఖచ్చితంగా వైడల్ పరీక్షలు నిర్వహించాలని, వారి ద్వారా పిల్లలు డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు సోకే ప్రమాదం ఉంటుందన్నారు. ఆర్.బి.ఎస్.కే ద్వారా వసతి గృహాలు, గురుకులాలు, కే.జి.బి.లో విద్యార్థినులకు క్రమం తప్పకుండా రక్త పరీక్షలు చేస్తునుండాలని, రక్త హీనత బాధపడే విద్యార్థినిలను గుర్తించి మందులు ఇవ్వాలని వాటిని తినిపించే బాధ్యతలు ఉపాధ్యాయులు తీసుకోవాలని ఆదేశించారు. పిల్లలకు మందులు ఇచ్చిన వాటిని తీసకుండ పడేస్తారని, అందువల్ల తినిపించే బాధ్యతలు ఉపాధ్యాయులకు అప్పగించాలన్నారు. వసతి గృహాలకు వచ్చే సరుకు విద్యార్థుల మెస్ కమిటీ ద్వారా సంతకాలు తీసుకోవాలని సూచించారు. ఆహారపు సరుకు వచ్చిన ప్రతిసారి స్టాక్ రిజిస్టర్ లో విద్యార్థుల సంతకం ఉండాలని, వస్తువుల కాలపరిమితిని తప్పకుండా పరిశీలించాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.డి. ఈ. ఒ గోవిందరాజులు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. జయచంద్ర మోహన్, ఆర్డీఓ పద్మావతి, ఎస్సి సంక్షేమ శాఖ అధికారి నుషిత, ఆర్.సి. ఒ లు, డి.సి. ఒ లు, వసతి గృహాల ప్రిన్సిపాల్ , తదితరులు పాల్గొన్నారు.

3 ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన కందుల ప్రేమ్ కుమార్

టీ మీడియా, సెప్టెంబర్13, కూసుమంచి

ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం కేందమైన కూసుమంచి గ్రామానికి చెందిన కందుల ప్రేమ్ కుమార్ 3 ఉద్యోగాలు సాధించి ఔరా అనిపించాడు. కూసుమంచి ప్రభుత్వ పాఠశాలలో చదివి 2011లో పదవ తరగతిలో మండల టాపర్‌గా నిలిచి, ఐఐటిలో సీట్ వచ్చినా పోకుండా కార్పొరేట్ కాలేజిలో ఇంటర్ పూర్తి చేసి, కాకతీయ యూనిర్సిటీలో ఇంజనీరింగ్ పూర్తి చేశాడు. గేట్ ద్వారా ఎమ్ టెక్ ఉస్మానియా యూనిర్సిటీలో చేస్తూ ప్రభుత్వ ఉద్యోగాలకు చదువుతూ సెంట్రల్‌లో రైల్వే డిపార్ట్మెంట్‌లో జూనియర్ ఇంజనీర్‌గా ఉద్యోగం సాధించాడు. భారత వాతావరణ శాఖ (IMD)లో scientific assistantగా ఉద్యోగం సాధించాడు. ఇటీవల నిర్వహించిన తెలంగాణ జెన్ కో అసిస్టెంట్ ఇంజనీర్ రిక్రూట్‌మెంట్‌లో అసిస్టెంట్ ఇంజనీర్‌గా ఉద్యోగాలు వచ్చాయి అని కుటుంబ సభ్యులు తెలిపారు. ఇక్కడితో కాకుండా సివిల్స్‌కు సన్నద్ధం అవుతున్నట్లు పేర్కొన్నారు.. కుటుంబ సభ్యుల సహకారం వల్లే వాటిని సాధించినట్లు ప్రేమ్ కుమార్ తెలిపారు.

సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలి

- డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్

టీ మీడియా, సెప్టెంబర్ 13, వనపర్తి బ్యూరో :

వనపర్తి పట్టణం లోని భగీరత కాలనీ, ఎన్టీఆర్ కాలనీ, శ్రీనివాస కాలనీ క్షేత్రస్తాయిలో పర్యటించి ప్రతి ఆశ ప్రతి శుక్రవారం డ్రైడే ప్రోగ్రాము రోజు ప్రతి ఇల్లు సర్వే చేసి అనుమానిత మలేరియా, డెంగ్యూ చికున్ గునియా, వైరల్ ఫీవర్, మొదలగు వ్యాధులను గుర్తించి జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేయాలని డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్సూచించారు ప్రతి ఆశ డ్రైడే రోజు 100 ఇండ్లు సర్వే చేసి, సర్వే అనంతరం రిపోర్టును జిల్లా అధికారులకు పంపించాలని తెలిపారు. అదేవిధంగా తమ పరిధిలోని ప్రజలకు సీజనల్ వ్యాధులు గురించి అవగాహన కల్పించాలని తెలిపారు.ఇంటి పరిసరాల్లో నీరు నిలవకుండా ఉండేటట్లు చూసుకునే విధంగా కాలనీవాసులకు అవగాహన కలిగించాలని, అదేవిధంగా నీరు నిలిచిన ప్రాంతంలో, కుంటల్లో ఆయిల్ బాల్స్ వేయాలని తెలిపారు.వారానికి ఒకసారి నీటి నిల్వపాత్రలను, డ్రమ్ముల లో, తొట్టిలలో , సిమెంట్ ట్యాంకుల లో, ప్లాస్టిక్ కంటైనర్ లో, ప్లాస్టిక్ బిందెలలో ,నీటిని పూర్తిగా తీసి, పారబోసి శుభ్రం చేయాలి ,పాకరా పట్టకుండా ఉండేటట్లు చూడాలని ప్రజలకు అవగాహన కలిగించాలి.ఇంటి కిటికీలకు వెంటిలేటర్ పై, సన్నని జాలీలను బిగించి, దోమలు రాకుండా చూడాలని, చీకటి పడగానే ఇంట్లోకి దోమలు రాకుండా తలుపులు, కిటికీలు మూసుకోవాలని ప్రజలకు అవగాహన కలిగించాలి.కచ్చితంగా ప్రజలందరూ దోమతెరలు వాడేటట్లు అవగాహన కలిగించాలని అదేవిధంగా ఇంటి పరిసరాలలో కాలువలలో చెత్తను వేయరాదని దీనివల్ల నీటి నిల్వలు పెరిగి దోమలు పెరుగుతాయని దీని వలన , మలేరియా డెంగు ,విష జ్వరాలు వచ్చే అవకాశం ఉందని ప్రజలకు అవగాహన కలిగించాలని తెలిపారు. వాడి పడవేసిన ప్లాస్టిక్ గ్లాసులు కొబ్బరి బోండాలు చిన్న చిన్న కుండలు, రోలు లాంటి వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూడాలని తెలిపారు.ఇంటి పై కప్పు లపై ఉన్న ఓవర్ హెడ్ ట్యాంకులు, సంపులు , నీటి కూలర్స్ లలో నీరు నిల్వ ఉండకుండా, వారానికి ఒకసారి శుభ్రపరచుకోవాలని ప్రజలకు అవగాహన కలిగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అర్బన్ ఆరోగ్య శాఖ వైద్య సిబ్బంది అయినటువంటి శ్రీనివాసజీ సీఎచ్ఓ కుమారస్వామి, ఏఏంఓ సూపర్వైజర్లు, ఆరోగ్య కార్యకర్త శ్రీను, కమ్యూనిటీ సూపర్వైజర్లు ఆశాలు పాల్గొన్నారు.

వైభవంగా చవితి ఉత్సవాలు

టీ మీడియా సెప్టెంబర్ 13 అమీన్ పూర్

మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ శివాలయం ఎక్స్ రోడ్ వద్ద శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని, జయలక్ష్మీ నగర్ కాలనీ లోని వినాయక మండపంలో ప్రతిష్టించిన స్వామివారిని దర్శించుకున్న పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పై దాడి హేయమైనా చర్య

టీ మీడియా, సెప్టెంబర్ 13, గోదావరిఖని ప్రతినిధి:

ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై దాడి హేయమైన చర్య శాంతి భద్రతలను కాపాడడంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలం అయ్యిందని శాసనసభ్యుని పై జరిగిన దాడికి సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని, రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షులు కోరుకంటిచందర్ డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ గోదావరి బ్రిడ్జిపై మాజీ శాసనసభ్యులు ఆధ్వర్యంలో టిఆర్ఎస్ శ్రేణులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరికెపూడి గాంధీ అనుచరులను వెంటవేసుకొని తోటి శాసనసభ్యుడు పై దాడి చేయడం హేయమైనా చర్య అన్నారు. గాంధీ ఇంకా కాంగ్రెస్లో చేరలేదు టిఆర్ఎస్ పార్టీలోనే ఉన్న అన్న అరికపూడి గాంధీ మాటలకు కౌశిక్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ శాంతియుతంగా రేపు ఉదయం అరికపూడి ఇంటికి వెళ్లి ఇంటిపై టిఆర్ఎస్ జండా ఎగరవేసి అతనికి పార్టీ కండువా కప్పి కేసిఆర్ దగ్గరికి తీసుకువెళ్తానని మాట్లాడడం జరిగిందన్నారు రాజకీయాల్లో దానికి మీ అభిప్రాయం చెప్పాలి కానీ సమాధానం చెప్పకుండా కౌశిక్ రెడ్డి పై వాడరాని భాష మాట్లాడుతూ ఇంటిపై దాడికి రావడం సిగ్గుచేటని కౌశిక్ రెడ్డిని పోలీసులతో ఇంటిలోనే నిర్బంధించి ప్రభుత్వం అరికెపూడి గాంధీని మాత్రం వందలాది అనుచరులతో కౌశిక్ రెడ్డి ఇంటి పైకి వెళ్లి దాడి చేసేలా ఉసిగొల్పిందన్నారు. అరికపూడి గాంధీని వందలాది అనుచరులను కౌశిక్ రెడ్డి ఇంటి వద్దకు చేరేవరకు ఎందుకు ఆపలేకపోయారని అతను ఎలా రాగలిగాడు ఎవరిక కనుషన్నులలో ఇదంతా నడుస్తుందో ప్రజలందరికీ తెలుసు అన్నారు. ఒక ప్లాన్ ప్రకారం జరిగిందని దాడి చేయడానికి కాకపోతే ముందుగానే టమోటాలు, గుడ్లు,రాళ్లు, ఎలా తెచ్చుకుంటారని ఆయన ప్రశ్నించారు. టిఆర్ఎస్ పార్టీలో గెలిచి కాంగ్రెస్లో చేరిన అరికెపూడి గాంధీ చేరిన మిగతా ఎమ్మెల్యేలు రాజీనామా చేసి మళ్ళీ ఎన్నికల్లో పోటీ చేయాలని లేకుంటే రాబోయే రోజుల్లో న్యాయస్థానంలో ప్రజా కోర్టులో మీకు శిక్ష తప్పదని హెచ్చరించారు. కౌశిక్ రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ గుండాలు దాడి చెయ్ చూస్తూ నివారించకపోవడం కాంగ్రెస్ అసమర్థ పాలనకు నిదర్శనమని ఇది ప్రజా పాలన కాదు పోలీస్ గుండా పాలన సాగుతుందని నిరసనలు కూడా తెలుపకుండా అరెస్టు చేసి జైపూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారని తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో పెంట రాజేష్, బొడ్డు రవీందర్, నూతి తిరుపతి, జక్కుల తిరుపతి, కృష్ణవేణి, విజయ గుంపుల లక్ష్మి, సంధ్యారెడ్డి, స్వప్న, తిరుమల,లింగాపూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్, ప్రశాంత్, శ్రావణ్, బొబ్బిలి సతీష్ లో ఉన్నారు.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహేష్ కుమార్ గౌడ్

- మార్కెట్ యార్డ్ చైర్మన్ బండారి శ్రీనివాస్ గౌడ్

టీ మీడియా, సెప్టెంబర్13, వనపర్తి బ్యూరో :

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన మహేష్ కుమార్ గౌడ్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు. మార్కెట్ యార్డ్ చైర్మన్ బండారి శ్రీనివాస్ గౌడ్ నివాసం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ రాహుల్ గాంధీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆశీస్సులతో తెలంగాణ పిసిసి అధ్యక్షులుగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గౌడ కులస్తులకు వెన్నెముక అయిన మహేష్ కుమార్ గౌడ్ ఈనెల 15 వ తేదీన ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలుపుతూ సహకరించిన ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేలకు మిగతా పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. రాబోవు కాలంలో జిల్లా గౌడ సంఘం తరపున వారికి అండగా ఉంటాం అలాగే గౌడ సంఘానికి అధిక ప్రాధాన్యత ఇచ్చే విధంగా కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ బ్రహ్మచారి, కృపానందగౌడ్, నరేందర్ గౌడ్ వేణుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాసులుకు యు.టి.ఎఫ్ ఆధ్వర్యంలో సన్మానం

టీ మీడియా ,సెప్టెంబర్ 13, పెద్దదోర్నాల :

పెద్ద దోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో. ఉపాధ్యాయుడుగా జి. సి .స్కూల్ లోవిధులు నిర్వహిస్తున్న కోటపాటి శ్రీనివాసులు కు.జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్నందుకు గాను యు.టి.ఎఫ్.ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆటోరియంలో.సన్మానం కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మండల అభివృద్ధి అధికారి ఎం .మస్తాన్ నాయక్.. ఎం.ఈ.ఓ 2. మార్కాపురం ఎం.ఈ.ఓ. బి.రాందాస్ నాయక్. త్రిపురాంతకం ఎం.ఈ.ఓ. తులసి మల్లికార్జున నాయక్. యు.టి.ఎఫ్. జిల్లా కార్యదర్శి. పి. ప్రభాకర్.మాట్లాడుతూ. 19సంవత్సరాలుగా ఉపాధ్యాయుడిగా విధులను నిర్వర్తిస్తూ .సమాజానికి ఆదర్శంగా నిలిచిన కోటపాటి శ్రీనివాసులు. కు.జిల్లా విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకోవడం ఉపాధ్యాయ వృత్తికి.గర్వారమని అన్నారు.ఈ సందర్భంగా శాలువా, తో ఘనంగా. అనంతరం. యు.టి.ఎఫ్.మెమెంటో బహుకరించారు . ఈ కార్యక్రమంలో యు.టి.ఎఫ్ అధ్యక్షులు. మోద్దు నాగేశ్వరావు. గౌరవ అధ్యక్షులు. మందగిరి వర్ధన్. రామకృష్ణ నాయక్. షేక్. షరీఫ్. జి. చిన్న ధర్మనాయక్.ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్. నారాయణరెడ్డి. ఆర్. సి. కోట. హెడ్మాస్టర్. మహంత్ నాయక్ .సీనియర్ ఉపాధ్యాయులు. మహిళ ఉపాధ్యాయులు. శ్రేయోభిలాషులు బంధుమిత్రులు ఘనంగా సన్మానించారు.

ఆర్‌బి ఐజాతీయస్థాయి క్విజ్ పోటీ

టీ మీడియా, సెప్టెంబర్ 13 ,పెద్ద దోర్నాల :

దోర్నాల లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మరియు భ్రమరాంబ మల్లికార్జున డిగ్రీ కళాశాలలలో రిజర్వ్ బ్యాంక్ ఇండియా స్థాపించి 90 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భాన్ని పురస్కరించుకుని డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఆన్లైన్ క్విజ్ పోటీలను నిర్వహించనున్నదని విద్యార్థులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకుని విజయం సాధించాలని కళాశాల ప్రిన్సిపల్ బట్టు రమణారెడ్డి విద్యార్థులకు తెలిపారు. స్థానిక బి .ఎం .డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఉదయం సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్, కర్నూలు వారి ఆధ్వర్యంలో డిగ్రీ చివిరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు క్విజ్ కార్యక్రమానికి సంబంధించిన ప్రత్యేక అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమ నిర్వాహకులు సి. హెచ్ ఎహెజ్కేలు మాట్లాడుతూ ..మొత్తం 23 అంశాలపై ఆన్లైన్ ద్వారా క్విజ్ కార్యక్రమం జరుగుతుందని విద్యార్థులు ఈ నెల 17వ తేది సాయంత్రంలోగా ఇద్దరితో కూడిన జట్టుగా సిద్ధమై రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని 19 వతేది నుండి 21 వతేది లమధ్య ఉదయం 9 గంటల నుండి రాత్రి 9 గంటలలోపు ఎప్పుడైనా ఏరోజైన జట్టు ఆన్లైన్ ద్వారా వారికి ఇవ్వబడిన యూజర్ ఐడి పాస్వర్డ్తో లాగిన్ అయ్యి రాష్ట్ర, జోనల్ లేదా నేషనల్ స్థాయిలలో ఏదైన ఒక ఆప్షన్ ఎంచుకొని ఇవ్వబడిన 36 ప్రశ్నలకు జవాబులు 15 నిమిషాలలో పూర్తి చేయాలని నిర్వాహకులు ఎహెజ్కేలు అన్నారు. రాష్ట్రస్థాయిలో గెలుపు సాధించిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు 2 లక్షలు, 1.5 లక్షలు, 1 లక్ష కాగా జోనల్ లేక జాతీయ స్థాయిలలో గెలుపును కైవసం చేసుకున్న వారికి లక్షలలో నగదు బహుమతులు ఉండటం విశేషమని విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకుని విజయం సాధించాలని బట్టు రమణారెడ్డి అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ బట్టు రమణారెడ్డి. తో పాటు ,కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్ బట్టు రిత్విక్ రెడ్డి, అధ్యాపకులు,, బెంజిమెన్, మహబూబ్ బాషా, మల్లికార్జున, వెంకటరెడ్డి,, ప్రభుత్వ డిగ్రీ కళాశాలప్రిన్సిపాల్ సావిత్రి,అధ్యాపకులు శ్రీనివాస్,విజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా కట్టిన అర్చ్ ని తొలగించాలి

- హిందూ వాహిని

టీ మీడియా, సెప్టెంబర్ 13, వనపర్తి బ్యూరో :

వనపర్తి పట్టణంలోని 22 వార్డ్ లోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా అక్రమంగా నిర్మించిన ఒక అర్చ్ నీ తొలగించాలనీ హిందూ వాహిని పట్టణ శాఖ అధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంలో పట్టణ కన్వీనర్ నంద యాదవ్ మాట్లాడుతూ కాలనీ లో రాత్రి కి రాత్రే అతి పెద్ద అర్చ్ నిర్మాణం చేయడం జరిగింది. ఏలాంటి అనుమతులు కానీ కౌన్సిల్ తీర్మానం కానీ చేయకుండా ఒక వర్గం వారికి మాత్రమే మద్దతుగా వ్యవహరిస్తూ ఇలా

త్వరలో ట్రాన్స్‌జెండర్లకు కొత్త బాధ్యతలు..

-సీఎం రేవంత్ రెడ్డి వినూత్న ప్రయోగం..!

టీ మీడియా, సెప్టెంబర్ 13,హైదరాబాద్ :తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంతూరు కొండారెడ్డిపల్లి చరిత్ర సృష్టించబోతోంది. రాష్ట్రంలోనే తొలి గ్రామంగా రికార్డ్ నెలకొల్పేందుకు రెడీ అవుతోంది. ఇప్పటికే అధికారులు సర్వే కూడా చేపట్టారు. హైదరాబాద్ మహానగరంలో ట్రాఫిక్ సమస్యలను సులభతరం చేయడానికి ముఖ్యమంత్రి ముందుకొచ్చిన వినూత్న ఆలోచన ఇప్పుడు హాట్ టాపిక్ గా ఇంట్రెస్టింగ్ గా మారింది. ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీని వాలంటీర్లుగా వినియోగించేందుకు పరిశీలించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ ఆలోచన ద్వారా ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీకి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, వారికి సమాజంలో గౌరవం తీసుకురావడమే కాకుండా, నగర ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడంలో కూడా ఒక కొత్త మార్గం చూపించినట్లు అవుతుందని భావిస్తున్నారు సీఎం రేవంత్. హోమ్ గార్డ్స్ తరహాలో వారికి ఉపాధి కల్పించడానికి చర్యలు తీసుకోవాలని కూడా అధికారులను సీఎం సూచించారు. జీహెచ్ఎంసీ పరిధిలో రోడ్లు, ఫుట్ పాత్ ల అభివృద్ధి, శుభ్రత, ఇతర కీలక పనుల పురోగతిపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా, టెండర్ల ద్వారా పనులు చేపట్టిన కాంట్రాక్టర్ల పనితీరుపై ఆయన నిశితంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. పనుల్లో నిర్లక్ష్యం వహించే కాంట్రాక్టర్లను ఏమాత్రం ఉపేక్షించరాదని సీఎం ఆదేశించారు. అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. రోడ్ల అభివృద్ధి, ఫుట్ పాత్ నిర్మాణాలు, ఇతర పనులను గడువులోపు పూర్తిచేయాల్సిన బాధ్యత కాంట్రాక్టర్లపై ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. అలాగే, నిర్లక్ష్యంగా వ్యవహరించిన కాంట్రాక్టర్లపై పూర్తి స్థాయి నివేదికను 15 రోజుల్లోగా సమర్పించాలని అధికారులను ఆదేశించారు. తప్పుడు నివేదికలు సమర్పించిన అధికారులపై చర్యలు తప్పవని సీఎం రేవంత్ హెచ్చరించారు. నగరంలో అనేక ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి చర్యలు జరుగుతుండగా, అవి సమయానికి పూర్తవ్వడం కోసం తగిన క్రమశిక్షణతో పని చేయాలని సీఎం ప్రత్యేకంగా ఆదేశించారు. ఇక ఇదే సమావేశంలో ముఖ్యమంత్రి ట్రాఫిక్ స్ట్రీమ్‌లైన్ చేయడంలో ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీని వాలంటీర్లుగా వినియోగించేందుకు పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఈ విధానం ద్వారా ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో వాలంటీర్లుగా పనిచేసే ట్రాన్స్‌జెండర్లకు ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని సీఎం అభిప్రాయపడ్డారు. ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీకి స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు హోమ్ గార్డ్స్ తరహా ఉద్యోగాలను పరిగణలోకి తీసుకోవాలని సీఎం సూచించారు. ఆసక్తి ఉన్న వ్యక్తుల వివరాలను సేకరించి, తగిన విధానాలు రూపొందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి సూచించిన ఈ కొత్త ఆలోచన ఒకవైపు ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీకి సమాన అవకాశాలు కల్పిస్తుండగా, మరోవైపు నగర ట్రాఫిక్ సమస్యలపై ఒక పరిష్కార మార్గాన్ని అందిస్తుందని భావిస్తున్నారు.

విద్యార్థికి సైకిల్ ను అందజేసిన
ఉపాధ్యాయ బృందం.

టీ మీడియా సెప్టెంబర్ 13

చిన్నంబావి:చిన్నంబావి మండలం వెలగొండ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదువుతున్న గోవర్ధన్ 8వ తరగతి, సీతాపురం భాస్కర్ 6వ తరగతి, అనే ఇద్దరు విద్యార్థులు మియాపూర్ గ్రామం నుండి ప్రతి రోజు వెలగొండ పాఠశాలకు నడుచుకుంటూ వస్తున్నారు. వీరి ఇబ్బందులు గమనించిన పాఠశాల అధ్యాపక బృందం విద్యార్థులకు ఒక సైకిల్ మరియు సైకిల్ పంపును వితరణ చేశారు. అనంతరం రెండో విడత ఏకరూప దుస్తుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఇందిర రెడ్డి, ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్, పాఠశాల ఉపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, జ్యోతి, శ్రీదేవి, సుజాత, రాము, వెంకటయ్య, తదితరులు, పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే

టీ మీడియా, సెప్టెంబర్ 13, గోదావరిఖని ప్రతినిధి:

రామగుండం లో ఎనిమిది వందల మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. త్వరగా విద్యుత్ ప్లాంట్ నిర్మాణం చేయాలని ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ ముఖ్యమంత్రిని కోరారు. రామగుండంలో ఉన్న సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ కాలేజీలో అదనపు విభాగాలు ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ ను ఎమ్మెల్యే కోరారు.

మరిన్ని సకల సౌకర్యాలతో సదుపాయాలతో పాటు నర్సింగ్ కాలేజ్ పారామెడికల్ ఫిజియోథెరపీ, కాలేజ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించాలని కోరారు. తద్వారా హెల్త్ యూనివర్సిటీగా ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతంలో ఆరోగ్యకరమైన వాతావరణ ఉంటుందన్నారు. అధునాతనమైన సౌకర్యాలతో వైద్య సదుపాయాలు అందిస్తే కార్మిక, కర్షక కుటుంబాలు ఆరోగ్యంగా సంతోషంగా ఉంటాయన్నారు. సీఎం సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఆస్పత్రులన్నీ బంద్.. రోగుల అవస్థలు..

- దాడులు సహించేది లేదు

టీ మీడియా, సెప్టెంబర్ 13 ,పెద్దపల్లి :

వైద్యునిపై జరిగిన దాడిని నిరసిస్తూ ఆసుపత్రులన్నీ మూసివేశారు. శుక్రవారం పెద్దపెల్లి జిల్లాతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ ఆస్పత్రిలన్నీ మూసివేసి వైద్యులు నిరసన వ్యక్తం చేశారు. గురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని పిల్లల వైద్య నిపుణులు రాజేష్ పై కత్తితో దాడి చేసిన గాయపర్చిన అంశాన్ని ఐఎంఏ తీవ్రంగా పరిగణించింది. ఆస్పత్రాన్ని మూసివేసి వైద్య సేవలను నిలిపివేశారు. వైద్యులపై దాడి చేస్తే సహించేది లేదని, వైద్యుడు రోగి ప్రాణాలను తీయాలనుకోడని, ప్రాణం పోసే వైద్యులపై దాడి సరైంది కాదన్నారు. ఆస్పత్రిలన్నీ మూసివేయడంతో రోగులు తీవ్ర అవస్థలు పడ్డారు.

టేకు చేట్లను నరికిన 8 మందిపై కేసు నమోదు

టీ మీడియా, సెప్టెంబర్ 13 ,జన్నారం:

మంచిర్యాల జిల్లా కవ్వాల జన్నారం అటవీ డివిజన్ ఇందనపల్లి పరిధిలోని లోతోర్రె బీటులో మూడు విలువైన టేకు చేట్లను నరికి ఇతర ప్రాంతాలకు తరలించినట్లు సమాచారం మేరకు 8 మందిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఇందనపల్లి రేంజ్ అధికారి హఫీజుద్దీన్ గురువారం తెలిపారు. నాయకపు గూడకు చెందిన కొమర గట్టయ్య, ముచినేని బాపురావు, కొమెర రాజన్న, గట్టయ్య, మహేష్, కిట్టు, మేకా నరేష్ లు టేకు చేట్లను నరికి వివిధ ప్రాంతాలకు తరలిస్తున్నారని%ా% ఆ చెట్ల విలువ దాదాపు రూ.38వేలు ఉంటుందని ఆయన తెలిపారు. త్వరలోనే వారిని రిమాండ్ కు తరలించనున్నట్లు ఆయన చెప్పారు.

పౌర పరిరక్షణ దినోత్సవం

టీ మీడియా,సెప్టెంబర్ 13, పెద్ద దోర్నాల :

దోర్నాల మండలంలోని ఈరోజు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఎస్. సావిత్రి . మాట్లాడుతూ. ఐక్యరాజ్యసమితి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 16న ఓజోన్ దినోత్సవం నిర్వహించాలని సూచించింది. అని తెలియజేస్తూ, ఓజోన్ పొర అంతరించడం వలన మానవాళికి ముప్పు పొంచి ఉంది అని తెలియజేశారు. ఓజోన్ పొరను మనం రక్షించుకోవాలంటే తప్పనిసరిగా అడవుల నరికివేతను అరికట్టాలి, మొక్కలను పెంచాలి, యంత్రాల నుంచి వినాశకరా వాయువులను విడుదల చేస్తున్న పరిశ్రమలు రక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు. తదుపరి ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్. కే .విజయబాబు, డాక్టర్ .ఎన్. శ్రీనివాసచార్యులు, ఎస్కె అక్రమ్,జి.రమేష్,అతిథి అధ్యాపకులు,విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పథకం పై అవగాహన సదస్సు

టీ మీడియా,సెప్టెంబర్ 13, గోదావరిఖని ప్రతినిధి:

రామగుండం కార్పొరేషన్ పరిధి ఆరో డివిజన్ జంగాలపల్లి లో శుక్రవారం ప్రధానమంత్రి మత్స్య గాంధీ యోజన పథకం పై కేంద్ర ప్రభుత్వం సహకారక సంస్థ మినిస్ట్రీ ఆఫ్ కోఆపరేటివ్ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఇన్చార్జ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూప్రధానమంత్రి మత్స్య గాంధీ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల చైర్మన్ పూల బోయిన భూమయ్య పెద్దపల్లి మత్స్య గాంధీ ఇన్చార్జ్, పద్మ మంచిర్యాల జిల్లా ఇంచార్జ్, సంపత్ పాల్గొని లబ్ధిదారులకు మార్గదర్శకాలను సూచించారు. జిల్లా పర్యటనకు వచ్చిన కేంద్ర ప్రభుత్వ సహకార సంస్థ కోఆపరేటివ్ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఇన్చార్జి శ్రీనివాసును గౌతమి నగర్ లో బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర నాయకులు సోమవారపు లావణ్య, అరుణ్ కుమార్ ఘనంగా శాలువతో సత్కరించారు.

ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం

టీ మీడియా సెప్టెంబర్ 13 చిన్నంబావి:

చిన్నంబావి మండల కేంద్రంలోని బెక్కెం గ్రామంలో రామాలయం కాలనీ పాత గ్రామపంచాయతీ దగ్గర ఏర్పాటు చేసిన గణనాథుని దగ్గర అన్న ప్రసాద కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గత ఏడు రోజుల నుండి భక్తిశ్రద్ధలతో ఘనంగా పూజలందుకొని స్వామివారి దగ్గరికి వచ్చే భక్తులు స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా తమపై ఉండాలని అష్ట ఐశ్వర్యాలు సంతోషాలతో జీవితాలు గడపాలని స్వామివారిని వేడుకున్నారు. అనంతరం గణనాథుని దగ్గర ఏర్పాటు చేసినటువంటి మహా అన్నదాన కార్యక్రమంలో గ్రామంలోని చిన్న, పెద్ద ప్రతి ఒక్కరు అధిక సంఖ్యలో హాజరై అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణనాథుని సంఘ సభ్యులు జనం సాక్షి రిపోర్టర్ కిరణ్ కుమార్, కోట్ల రాజు, వినోద్ కుమార్, బాలకృష్ణ, అఖిల్, కురుమూర్తి, శివ గౌడ్, మహిళా భక్తులు శాంతమ్మ, గాయత్రి, శివమ్మ, నీరజ, మనీషా, నికిత, లావణ్య తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి సంఘ సభ్యులు మరియు వారి మిత్రబృందం ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలియజేశారు.

పెద్దపల్లికి ఉప ముఖ్యమంత్రి..

- ఏర్పాట్లను పరిశీలించిన సీపీ, కలెక్టర్

టీ మీడియా, సెప్టెంబర్ 13 ,పెద్దపల్లి బ్యూరో :

పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కోసం తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శనివారం పెద్దపల్లి జిల్లాలో పర్యటించనున్నారు. జిల్లా కేంద్రంతో పాటు ధర్మారం, జూలపల్లి, పెద్దపల్లి మండలాల్లో పలు సబ్ స్టేషన్ల నిర్మాణానికి భూమిపూజ చేయడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను ఉపముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు ధర్మారం మండలంలో ఏర్పాట్లను పరిశీలించారు. హెలిప్యాడ్ ను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.

శ్రీశైలం దేవస్థానానికి అరుదైన రికార్డు.

-లండన్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం..

టీ మీడియా, సెప్టెంబర్ 13,నంద్యాల: జిల్లా శ్రీశైలం మల్లన్న దేవస్థానం మరో అరుదైన రికార్డ్ సొంతం చేసుకుంది. శ్రీశైలం ఆలయం విస్తీర్ణం, ఆలయంలోని నంది విగ్రహానికి ఆలయ నిర్వాహణకు ఇంగ్లాండ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు లండన్ సంస్థలో స్థానం సంపాదించుకుంది. ముఖ్యంగా పురాతన సంపద పరంగా, ఆధ్యాత్మికంగా, సాంస్కృతి సంప్రదాయాలు, ఆధ్యాత్మిక సత్యం అత్యున్నత భాందాగారంతో కూడిన విలువలు గల సజీవ స్వరూపంగా పౌరాణిక ప్రాముఖ్యత కలిగి ఉన్నందుకు ఇంగ్లాండ్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ లో శ్రీశైల ఆలయం నమోదు కాబడింది. దీంతో శ్రీశైలం దేవస్థానానికి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు ధ్రువీకరణ పత్రం వరించింది. లండన్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ దక్షిణ భారత ప్రాంతీయ విభాగపు సంయుక్త కార్యదర్శి డాక్టర్ ఉల్లాజి ఇలియాజర్ ధ్రువీకరణపత్రాన్ని అందజేశారు. శ్రీశైలక్షేత్ర ఆధ్యాత్మిక ప్రాముఖ్యత, ప్రధానాలయ విస్తీర్ణం, ప్రధానాలయం చుట్టూ ఉన్న అరుదైన శిల్పప్రాకారం, క్షేత్రంలోని ప్రాచీన కట్టడాలు తదితర అంశాల ఆధారంగా శ్రీశైల ఆలయాన్ని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డు జాబితాలో చేర్చినట్లుగా ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ ధ్రువీకరణ పత్రాన్ని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి,ఆలయ ఈవో పెద్దిరాజుకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ జాయింట్ సెక్రెటరీ ఉల్లాజీ ఎలియజర్ అందజేశారు. పరిపాలనా కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన ఈ ధ్రువీకరణపత్రం అందజేత కార్యక్రమానికి ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో శ్రీశైల క్షేత్రానికి చోటు లభించడం సంతోషం కలిగిస్తుందన్నారు. అయితే గతంలోనూ దేవస్థానంలో 7 విభాగాలకు ఐ.ఎస్.ఓ ద్వారా ధ్రువీకరణ పత్రలను అందుకున్న శ్రీశైలం మల్లన్న ఆలయం సొంతం చేసుకుంది.

కుంకుమార్చన , అన్నదానం

టీ మీడియా, సెప్టెంబర్ 13, రామకృష్ణాపూర్ :

క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ భగత్ సింగ్ నగర్ లోని స్నేహ గణేష్ మండలి క్వార్టర్స్ ఏరియా వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకుడు రామకృష్ణ శర్మ మంత్రోచ్ఛారణ లతో కుంకుమ పూజను ఘనంగా శుక్రవారం నిర్వహించారు. అనంతరం బొజ్జ గణపయ్య లడ్డు ప్రసాదాన్ని,కళశం, పట్టు వస్త్రాలను వేలంపాట కమిటీ సభ్యులు నిర్వహించారు. వేలం పాటలో లడ్డు పాడుకున్న భక్తుడు నల్ల ఉమా సంపత్ రెడ్డి దంపతులు 21516 లకు,కలశంను దాసరి సుజాత లక్ష్మణ్ దంపతులు 9116 లకు, పట్టు వస్త్రాలను గడిల కల్పన విజయ్ కుమార్ దంపతులు 1616 లకు గాను కైవాసం చేసుకున్నారు. అలాగే విగ్నేశ్వరునికి ఇష్టమైన ఉండ్రాళ్లు, మోదకాలు,మొదలైన 108 రకాల ప్రత్యేక నైవేద్యాలను భక్తులు సమర్పించారు. అందర్నీ చల్లగా చూడమని లంబోధరున్ని కోరుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి గణనాథుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆర్కేపి పట్టణ ఎస్సై రాజశేఖర్ సుమలత దంపతులు గణనాథున్ని దర్శించుకోవడం జరిగింది. స్నేహ గణేష్ కమిటీ సభ్యులు ఎస్సైని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఆకుల రాజన్న,కౌన్సిలర్లు ఎర్రబెల్లి రాజేష్,మేకల తిరుమల,లింగరావు,సంపత్ రెడ్డి, డాక్టర్ సత్యనారాయణ,నర్సయ్య, లక్ష్మణ్,రాజశేఖర్,రవీందర్, శ్రీకాంత్,రాజకుమార్,కిట్టు, వేణుగోపాల్ రెడ్డి,ఆకాష్,రంగు కిషోర్,మోహన్,అజయ్,మహిళా భక్తులు,కమిటీ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కరానికి నిరంతరం కృషి

టీ మీడియా, సెప్టెంబర్ 13,ఎండపల్లి :

సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో ఉందని నిత్యం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తు ఇటు ప్రజలకు అటు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్నామని డిజేఎఫ్ (డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్) జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణ రెడ్డి అన్నారు. ఎండపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పడిన డిజేఎఫ్ యూనియన్ ప్రెస్ క్లబ్ మానసాని కృష్ణ రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణ రెడ్డి మాట్లాడుతూ అక్రిడేషన్ తో సంబంధం లేకుండా ప్రతి ఒక్క జర్నలిస్ట్ కి ఇండ్ల స్థలాలతో పాటు ఇండ్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్ట్ లపై ఉన్నా అక్రమ కేసులను ఎత్తి వేయాలని అన్నారు. జర్నలిస్ట్ కుటుంబలకు ఉచిత వైద్యంతో పాటు పిల్లలకు ప్రయివేట్ విద్యాలయాల్లో ఉచిత విద్యని అందించాలని డిమాండ్ చేశారు. ప్రజా సంక్షేమానికై పాటుపడే ప్రతి జర్నలిస్ట్ కి ప్రభుత్వ పథకాలు అందిచడమే లక్ష్యమని జర్నలిస్టుల హక్కుల సాధనకై, సమస్యలపై నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డి జే ఎఫ్ యూనియన్ తరుపుననిరంతరంపోరాడుతానని,అన్నారు. ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్ట్ ల సమస్యలను గుర్తించి పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గౌరి ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సు కోసం పాటు పడే వర్కింగ్ జర్నలిస్టులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మోటపలుకుల వెంకట్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోల శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మారాపెల్లి వేణుగోపాల్ రెడ్డి, రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బాస మహేష్, జిల్లా అధ్యక్షులు తోట్ల గంగాధర్, డి జే ఎఫ్ గౌరవ అధ్యక్షులు ఎలుకభగవాన్, అధ్యక్షులు గౌరీ ప్రభాకర్,ప్రధాన కార్యదర్శి బండి శ్రీధర్, ఉపాధ్యక్షులు తోడేటి మల్లేశం, తుమ్మ శ్రీనివాస్,కోశాధికారి ఎంసాని రమేష్, ప్రచార కార్యదర్శి పరకాల మనోజ్, కార్యవర్గ సభ్యులు వైద్య సతీష్, కుమ్మరి సురేష్,అలిశెట్టి అశోక్,తాళ్లపెల్లి సాగర్,ఎం డి రియాజ్,రవికాంటి గట్టయ్య,ధర్మారం అధ్యక్షులు గుండేటి సత్తయ్య,ప్రధాన కార్యదర్శి ఎదుల్ల ప్రభాకర్,దేవి రాజలింగు,బచ్చలి నర్సయ్య, పిట్టల స్వరూప రాణి,అడిషర్ల రాకేష్,బేక్కం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సర్వం కోల్పోయిన బాధితులకు అండగా నిలుద్దాం

- టిడిపి నాయకులు నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి

టీ మీడియా, సెప్టెంబర్ 12, మహానంది:

సర్వం కోల్పోయిన వరద బాధితులకు అండగా నిలుద్దామని టిడిపి నాయకులు నరాల చంద్ర మౌళీశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మహానంది మండలం మసీదుపురం గ్రామంలో శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు, సమన్వయకర్త బన్నూరు రామలింగారెడ్డి ఆధ్వర్యంలో 3 రోజులు విరాళాలు సేకరించామన్నారు. రూ.1 లక్ష రూపాయలు వచ్చాయని తెలిపారు. కొంతమంది దాతలు ఇంటి వద్దకు ఇవ్వడం జరిగిందని, వారికి ధన్యవాదాలు తెలిపారు. వరద బాధితుల కోసం తమ వంతు సాయంగా, దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఓ .ప్రతాప్ రెడ్డి,కె .శ్వేతు మహేశ్వర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైంది

- వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్

టీ మీడియా, సెప్టెంబర్ 13, వనపర్తి బ్యూరో :

ఉపాధ్యాయ వృత్తి అన్నిటికన్నా పవిత్రమైనదని వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. యాపర్ల జడ్పీ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై రాష్ట్ర ఉత్తమ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడుగా ఎన్నికైన పలుస శంకర్ గౌడ్ ను ఆయన ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పిల్లలను విజ్ఞానవంతులు గా తీర్చిదిద్దడమే కాకుండా సమాజ శ్రేయస్సు కోసం అంకిత భావంతో పనిచేసే ఉద్యోగం ఉపాధ్యాయ వృత్తి అని అన్నారు. ఆ కోవలో ఉపాధ్యాయులకు మార్గదర్శనం చేస్తూ పాఠశాలల విద్యార్థుల అభ్యున్నతి కోసం అంకిత భావంతో పనిచేసిన ప్రధానోపాధ్యాయుడు శంకర్ గౌడ్ అని కొనియాడారు. ముప్పై అయిదు సంవత్సరాలుగా ఆయన విద్యాశాఖకు అందిస్తున్న విశిష్టమైన సేవలకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు రావడం అభినందనీయం అని పలువురు హెడ్మాస్టర్ లు ఉపాధ్యాయులు శంకర్ గౌడ్ ను ప్రశంసించారు. అనంతరం శంకర్ గౌడ్ ను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బ్రహ్మం,మాజీ సర్పంచులు విక్రంగౌడ్,తేజవర్ధన్, జయమ్మ,స్వరాజ్యం బాబురెడ్డి,మన్యం, ఉమ్మల్ల రాములు హెచ్ ఎం లు నరసింహరావు విష్ణువర్ధన్ రెడ్డి రమేష్ బాబు,విజయవర్ధిని,ప్రముఖకవి జనజ్వాల, మైనోద్ధిన్ ఈశ్వర్ రెడ్డి,వెంకటేష్,బాలమ్మ,ఇందిర,ఆనంద్ రెడ్డి, మదుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యాలయ భవనం ప్రారంభోత్సవం...

టీ మీడియా, సెప్టెంబర్ 13, పెద్ద దోర్నాల:

పెద్దదోర్నాల లోని ఫారెస్ట్ కాంప్లెక్స్ ఆవరణలో అటవీ క్షేత్రాధికారి, కొర్రప్రోలు వారి నూతన కార్యాలయ భవనాన్ని శ్రీయుత విగ్నేష్ అప్పావ్ (డిప్యూటీ డైరెక్టర్, ప్రాజెక్ట్ టైగర్, మార్కాపురం) వారి చేతుల మీదుగా ప్రారంభించటం జరిగినది. సొంత ఇంటి మాదిరిగా ప్రతి విషయం లో చొరవ తీసుకోని సరైన ప్రమాణాలతో భవన నిర్మాణానికి కృషి చేసినందుకు శ్రీమతి ఏ . ప్రసన్న జ్యోతి ఫ్రాం , ఎస్.కె ఎండీ అన్వర్ భాష ఎఫ్ ఎస్ ఓ ఎస్.కె మహబూబ్ బాషా అబౌట్ లను డిప్యూటీ డైరెక్టర్ వారు ప్రశంసించటంతో పాటు రేంజ్ స్టాఫ్ కి శుభాకాంక్షలు తెలియపరచినారు. ఈ యొక్క కార్యక్రమంలో అటవీ క్షేత్రాధికారులు ఏ .ప్రసన్న జ్యోతి, ఈ .విశ్వేశ్వర రావు, నీలకంఠేశ్వర రెడ్డి, వరప్రసాద్, డివిజన్ ఆఫీస్ సూపర్డెంట్ న . వెంకట కృష్ణయ్య వారి సిబ్బంది, ఏపీజేఫోర్ , మార్కాపురం యూనిట్ ప్రెసిడెంట్ ఎం . వెంకటేశ్వర్లు మరియు రేంజ్ ఆఫీస్ సిబ్బంది పాల్గొనడమైనది.

పూజారికి ఘన సత్కారం

టీ మీడియా, సెప్టెంబర్ 13, మహానంది:

మహానందిలోని అయ్యన్నగర్ వినాయక ఉత్సవ ఘాటు వద్ద వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా,విగ్రహ ప్రతిష్ట, నిమజ్జనాలు విజయవంతంగా అయ్యేందుకు కృషి చేసినందుకు పూజారిని ఘనంగా సత్కరించారు. శుక్రవారం పుట్టుపల్లె గ్రామానికి చెందిన పూజారి దిమ్మ రామయ్యను గణేష్ కేంద్ర ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కంచర్ల శివశంకర్, ప్రధాన కార్యనిర్వాహక కార్యదర్శి కాకర్ల శివ, ప్రధాన కార్యదర్శి భూమా సుబ్బరామయ్య ఘనంగా శాలువతో సత్కరించారు. అనంతరం జ్ఞాపికను బహుకరించారు. ఈ కార్యక్రమంలో గణేష్ కేంద్ర ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గణపతి నిమజ్జనంలో పాల్గొన్న వజ్రాల రమేష్